క్లుప్తంగా

పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 21న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎక్కిరాల రవికుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్యక్రమంలో కనకరత్నం, జమలయ్య, ఏసోబు, శ్రీను పాల్గొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎస్సై నరేష్

ముదిగొండ: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని ఎస్సై నరేష్ అన్నారు. ముదిగొండలోని స్త్రీశక్తి భవనంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా జీవరత్నం, మండలాధ్యక్షుడు ఇనప ఉపేందర్, ఉపాధ్యక్షుడు గుంజలూరు వీరబాబు, ఏపీఎం చినవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామక ఉత్తర్వులు అందుకుంటున్న రామకృష్ణ

పెనుబల్లి: ఆదియోగి పరమేశ్వరా యోగా ఫౌండేషన్ సభ్యులు ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా చింతకింద రామకృష్ణను నియమించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు తుల్జాపూర్ వినోద్ ఉత్తర్వులు జారీ చేశారు. రామకృష్ణ కొన్నేళ్లుగా పలు జిల్లాలో ఉచిత యోగా శిబారాలు నిర్వహించి శిక్షణ ఇస్తున్నారు. అతని సేవలను గుర్తించిన ఫౌండేషన్.. ఉత్తమ అసిస్టెంట్ యోగా థెరిపిస్టు అవార్డు అందించి సత్కరించింది.

రాష్ట్ర కార్యదర్శిగా షాహిన్



షాహిన్‌ని అభినందిస్తున్న అధ్యాపకులు

మధిర: తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (475) మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా షాహిన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్లు షాహిన్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యాపకులు మాట్లాడుతూ.. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ షాహిన్ రాష్ట్రస్థాయిలో మహిళా విభాగంలో కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. షాహిన్ మాట్లాడుతూ.. జూనియర్ లెక్చరర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక



నాగేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడిగా స్థానిక విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వి.బాలాజీ, కోశాధికారిగా చీకటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా పి.ఈశ్వర్, సలహాదారునిగా మందపాటి ప్రభాకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా చెన్నారావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంతారావు, నాయుడు వెంకటేశ్వరరావు, నాసరయ్య, లక్కినేని ప్రసాద్, ఇస్మాయిల్, నాగేందర్‌రెడ్డి, ఒగ్గు భగవాన్‌రెడ్డి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాతో అంతరాయం

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతిలో గల 220 కేవీ ఉపకేంద్రంలో వార్షిక మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీ తిలక్, పెద్దగోపతి ఏఈ సురేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొణిజర్ల, చింతకాని మండలాల పరిధిలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

ఇక న్యూమోనియా కట్టడి

- 74 రోజుల కార్యాచరణ
- ఇంటింటా సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు అవగాహన



సత్తుపల్లిలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది



గంగారం ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అవినాష్

సత్తుపల్లిటౌన్: బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవటానికి న్యూమోనియా భారినపడకుండా ఉండేందుకు 'న్యూమోనియా లేని బాల్యం.. సరైన బాల్యం..'(సాన్స్) కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఐదేళ్లలోపు పిల్లల ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ వల్ల దగ్గు, జలుబు, జ్వరం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది పడుతూ న్యూమోనియాకు గురౌతున్నారు. ఈ ప్రాణాంతకమైన వ్యాధిని అరికట్టేందుకు వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాలో చర్యలు చేపట్టింది.

ఇంటింటా సర్వే..

జిల్లాలో ఐదేళ్లలోపు 97,750 మంది చిన్నారులు ఉన్నారు. సోమవారం నుంచి 74 రోజుల పాటు న్యూమోనియా కట్టడికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. జిల్లాలోని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహిస్తూ న్యూమోనియా బారిన పడిన చిన్నారులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. వీరికి న్యూమోనియా నివారణపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య జాగ్రత్తలపై అప్రమత్తం చేస్తున్నారు.

న్యూమోనియా లక్షణాలు..

పిల్లల్లో దగ్గు, జలుబు ఎక్కువగా ఉండటం. శ్వాస ఎక్కువసార్లు తీసుకోవటం, చాతిలోపలకు పోవటం వంటి ప్రాథమిక లక్షణాలు కన్పిస్తాయి. వీటితో పాటు తీవ్ర లక్షణాలుగా పిల్లలు నీళ్ల తాగలేకపోవటం, ఆహారం సరిగా తినలేని పరిస్థితి, శ్వాసతీసుకునే సమయంలో గురక రావటం, నీరసంగా, మత్తుగా ఉండటం వంటి లక్షణాలతో బాధపడుతుంటారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలి. (దీంతో న్యూమోనియాతో పాటు అనేక రకాల రుగ్మతల నుంచి కాపాడగలిగే రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది).
- తాగునీటి పాత్రలపై మూతలు ఉండాలి.
- ఆహారం తీసుకోవటానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.
- శరీరాన్ని పూర్తిగా బట్టలతో కప్పి ఉంచాలి.
- చలికాలంలో చిన్నారులకు ఉన్ని దుస్తులను ధరించాలి.
- పిల్లలకు సంపూర్ణంగా సమయానుసారంగా టీకాలు వేయించాలి.

న్యూమోనియా బాధితుల గుర్తింపు

ముదిగొండ: న్యూమోనియాతో బాధపడుతున్న ఐదు సంవత్సరాలలోపు పిల్లలను వైద్య సిబ్బంది ముదిగొండలో సోమవారం గుర్తించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వర కు ఈ కార్యక్రమం కొనసాగుతుందని వైద్యసిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ ఓలు దుర్గామల్లేశ్వరి, సరోజినిదేవి, కుమా రి, లత, వసంత, సత్యావతి పాల్గొన్నారు.

న్యూమోనియా బారినపడకుండా..



ఐదేళ్లలోపు చిన్నారులు న్యూమోనియా బారినపడకుండా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఆరోగ్య సిబ్బంది ప్రతిరోజు ఇంటింటా సర్వే నిర్వహిస్తూ 74 రోజుల పాటు అవగాహన కల్పిస్తారు. ప్రతి ఇంటిని మూడు నాలుగుసార్లు సర్వే చేసే విధంగా కార్యాచరణ రూపొందించాం.

– డాక్టర్ టి.సీతారాం, డిప్యూటీ డీఎంహెచ్ఓ, సత్తుపల్లి

ఊరూరా రామ మందిర అక్షింతలు పంపిణీ



మధిర: అక్షింతల కలశాలతో తరలివస్తున్న భక్తులు



ఎర్రుపాలెం: అక్షింతల కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

మధిర/ఎర్రుపాలెం: అయోధ్య కేంద్ర కార్యాలయంగా నిర్వహిస్తున్న రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా అందజేయబడుతున్న అక్షింతల కలశాల పంపిణీ కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గ ప్రధాన సంయోజక్ భట్ల పెనుమర్తి రాజేశ్వర శర్మ అక్షింతల కలశాలను మధిర మండల సహ సంయోజక్ మాదిరాజు దుర్గాప్రసాద్‌కు అందజేశారు. వీటిని రాయపట్నం సెంటర్ నుంచి మధిర రామాలయం వరకు భక్తులతో శోభాయాత్రగా తరలివచ్చి రామాలయంలో అక్షింతల కలశాలను ఉంచారు. అదే విధంగా మధిర నియోజకవర్గ ప్రధాన సంయోజక్ భట్ల పెనుమర్తి రాజేశ్వర శర్మ మండల కేంద్రంలో ఎర్రుపాలెం సహసం యోజక్ పింగళి శ్రీనివాసరావుకు అక్షింతల కలశాలను అందజేయగా.. వీటిని రింగ్ సెంటర్ నుంచి శ్రీబాలత్రిపుర సుందరీ సమేత శ్రీచంద్రమౌళేశ్వరిస్వామి, అమ్మవారి ఆలయం వరకు భక్తులతో శోభా యాత్రగా వెళ్లి ఆలయ ప్రాంగణంలోని భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు ప్రతి గ్రామానికి అక్షింతలు, కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రాల విజయ, భక్తులు దొడ్డా అశోక్‌కుమార్, కొప్పు రవికుమార్, జానకి శివ, పుప్పాల వెంకట్రావమ్మ, రజిత, ఆంజనేయులు, దామర్ల రూప, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరావు

తల్లాడ: తల్లాడ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశం గత ప్రభుత్వంలో మంజూరై ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన పథకాలను లబ్ధిదారులకు అందజేయాలని ఏక గ్రీవంగా తీర్మానించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఈఓఆర్డీ కొండపల్లి శ్రీదేవి, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఏఓ తాజుద్దీన్, వైద్యాధికారి రత్నమనోహర్, తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి, రఘుపతిరెడ్డి, ప్రభాకర్‌రావు, బ్రహ్మం, సీతారామిరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

గెలుపోటములు కాదు.. ప్రజా సమస్యలే ముఖ్యం



మాట్లాడుతున్న వీరభద్రం

ఏన్కూరు: కమ్యూనిస్టులకు గెలుపు ఓటములు ముఖ్యం కాదని.. ప్రజా సమస్యలే ముఖ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్య వీరభద్రం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల సీపీఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలకై నిత్యం పోరాటాలు చేయడమే కమ్యూనిస్టుల లక్ష్యంమన్నారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించలన్నారు. రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మెరుగు సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాములు, వెంకటయ్య, వేణు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే



కల్లూరురూరల్: చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టారాగమయి

కల్లూరు/కల్లూరురూరల్: మండలంలోని పోచవరంలో నిర్మించిన చర్చిని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరికీ క్రీస్తు ఆశీస్సులు ఉండాలని ప్రభువు చూపిన మార్గంలో నడవాలని కోరారు. మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్లూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికి.. సన్మానించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, సత్యంబాబు, రమేష్, ఎంపీటీసీ గోపిరెడ్డి, నగేష్, తురాబ్‌అలీ, ఉస్మాన్ ప్రభాకర్ చౌదరి, బాజీ, మోహన్, భరత్, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, గోపాలరావు, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ విద్యార్థికి సత్కారం..

సత్తుపల్లిటౌన్: జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రథమస్థానం సాధించిన సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి హర్షిత్‌ను స్థానిక క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్‌చార్జ్ శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

మధిర: రాష్ట్రస్థాయి అండర్ 14 ఖోఖో పోటీలకు ఎంపికైన మాటూరు హైస్కూల్ విద్యార్థిని మేడిశెట్టి మహలక్ష్మికి మధిర తహసీల్‌లో పనిచేస్తున్న ఎఎస్ఓ డివి సాయికుమార్ మంగళవారం రూ.2వేలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు మరో రూ.2 వేలు సాయంగా అందజేశారు. ప్రతిభా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మండల సహాయ గణాంకాల అధికారి సాయికుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితుడికి రూ.10వేలు..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మల్లారెడ్డి గోల్డ్ షాప్‌లో పని చేస్తుండగా.. ప్రమాదవశాత్తు ఒక కంటికి బర్మా తగలడంతో కంటిని కోల్పోయాడు. ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితుడు మల్లారెడ్డికి సోమవారం ఆత్మకమిటీ మాజీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు.

సీపీఎం నాయకుడు మృతికి నివాళి

కొణిజర్ల: మండలంలోని లాలాపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు సంక్రాంతి జానకిరామయ్య సోమవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం కురువృద్ధుడు సంక్రాంతి మధు సూధనరావులు సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం నాయకులు సరళ, వీరభద్రం, రాంబాబు, కృష్ణ, డీసీసీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, కృష్ణయ్య, నరసయ్య, చలపతిరావు, రవీందర్, చంద్రశేఖర్, బత్తిరన్న తదితరులు ఉన్నారు.

సీతారాంపురంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ



మహాపడిపూజలో అయ్యప్ప మాలధారులు

కారేపల్లి: మండలంలోని సీతారాంపురం గ్రామంలో చెన్నంశెట్టి భూషయ్య గురుస్వామి 18వ పడి సందర్భంగా.. శరత్, నాగేష్, భద్రయ్య గురుస్వాముల ఆధ్వర్యంలో మాలధారులు ఆదివారం రాత్రి ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు అయ్యప్ప స్వాములు నగరసంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి.. ప్రదీప్ గురుస్వామి సమక్షంలో అయ్యప్పస్వామి మహాపడి పూజలు చేశారు. ఈ సందర్భంగా.. శర్మ గురుస్వామి భజన బృందం అయ్యప్ప స్వామి పాటలు ఆలపించారు. అయ్యప్పస్వామి శరణుఘోషతో భక్తులకు తన్మయత్వాన్ని కల్గించింది. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలధారులు బుచ్చిరాములు స్వామి, రమేష్ స్వామి, అమృస్వామి, బన్సీలాల్ స్వామి, మహేష్ స్వామి, నవీన్ స్వామి, కిరణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రుద్రాక్షపల్లి భూములపై సర్వే జరిపించండి

సత్తుపల్లిరూరల్: మండలంలోని రుద్రాక్షపల్లి రెవెన్యూ భూములపై సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని బీఎస్ఎస్ఎం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు కోరారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాగమయిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ రికార్డుల ప్రకారం 1963 నుంచి 2023 వరకు సర్వే నంబర్ 360లోని 1,700 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ ఎన్నోసార్లు మెమోలు జారీ చేసినా సత్తుపల్లి రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే రాగమయి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరం మహేంద్ర, ఎడమ మహేష్, పాండ్ల ప్రసాద్, మహాదేవ సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి సత్కారం



వెంకటనర్సిరెడ్డిని సత్కరిస్తున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్

వైరా: గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు గత పదేళ్లుగా వైరా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ అభివృద్ధిలో పాలు పంచుకుని, పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేసినందుకు గాను వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డిని సోమవారం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావేద్ తదితరులున్నారు.

సద్వినియోగం చేసుకోండి

వేంసూరు: వేంసూరు విద్యుత్ సెక్షన్ కార్యాలయం ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్వీ వేణుగోపాలచారి పేర్కొన్నారు. ఈ సదస్సులో విద్యుత్ పునరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసులు తదితర వాటికి సంబందించిన ఫిర్యాదులు స్వీకరించబడతాయన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని.. సత్తుపల్లి, వేంసూరు, రాయుడు పాలెం, గంగారం సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

తల్లాడ: స్థానిక బాలభారతి విద్యాలయంలో సెమీ క్రిస్మస్‌వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు జననం, పశువుల పాక, శాంటా క్లాస్ బహుమతులు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో తల్లాడ లూర్దుమాతా చర్చి ఫాదర్ ప్రాన్సిస్, కేఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కె.ప్రవీణ్, ప్రిన్సిపాల్ టి.రామారావు, వి.నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న పీఆర్టీయూ నాయకులు

పెనుబల్లి: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.మధు, ఆర్.రంగారావులు డిమాండ్ చేశారు. సోమవారం వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, వీరయ్య చౌదరి, మండల అధ్యక్షులు సురేష్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మహేష్, కార్యవర్గ సభ్యులు సురేష్‌బాబు, రామానుజాచార్యులు, బాలాజీ, సుధాకర్, వెంకన్న, శ్రీనివాసరావు, వెంకటాచలం, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



సుబ్రహ్మణ్య స్వామి కావడి సేవ

మధిర: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమం ఘనంగా జరిగింది. అమ్మవారి ఆలయ ఆవరణలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అర్చకుడు శ్రీనివాసుల శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించి.. తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. నాగేంద్ర స్వామిని దర్శించుకుని భక్తులు పూజలు చేశారు.

తల్లాడలోని ఆలయంలో..

తల్లాడ: తల్లాడలోని కొత్తగూడెం రోడ్డులో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం నాలుగో వార్షికోత్సవం, సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా తమిళనాడులోని పళని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం తరహాలో ఇక్కడ ఆలయ కమిటీ ప్రత్యేకంగా గత నెల రోజుల నుంచి ఏర్పాట్లు చేసుకొని కావడి సేవ నిర్వహించింది. ప్రత్యేకంగా తయారు చేయించిన పాత్రల్లో పంచామృతాలు ఉంచి, పల్లకీలో వల్లీదేవి సమేత సుబ్రహ్మణ్యస్వామి వార్లను ఉంచి ఊరేగించారు. అనంతరం తనుగుల మణికంఠశర్మ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వల్లీదేవీ సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు.

శ్రీ సాయిధ్యాన మందిరంలో..



శ్రీ శివాంజనేయస్వామి దేవాలయంలో..

కల్లూరు: కల్లూరులోని శ్రీ శివాంజనేయదేవస్థానం, శ్రీ సాయిధ్యాన మందిరంలో ప్రధాన అర్చకుడు యలమంచిలి సత్యకుమార్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి కల్యాణ మహోత్సవం జరిగింది. కల్లూరుకు చెందిన మంచాల రత్నం, భారతి దంపతులు కల్యాణానికై రూ.52 వేల విలువైన పంచలోహ విగ్రహాలు సమర్పించారు. వాసాల శ్రీనివాస్, స్వాతీలు స్వామివారికి మకర తోరణం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు నరసింహారావు, సూర్యనారాయణ, మోహన్‌రావు, మాధవరెడ్డి, రామారావు, కృష్ణయ్య, నరేంద్రబాబు, శ్రీసాయి ధ్యాన మందిరం నిర్వాహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో..



శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి బోడు కాలనీలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కమిటీ సభ్యులు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహంకాళి పూర్ణచంద్రరావు, స్వాతి దంపతులు కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బేతిని కోటయ్య, ఆలయ కమిటీ సభ్యులు దామోదర్, మధు, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, మల్లూరి సూర్యనారాయణ, అనీల్, రాంబాబు పాల్గొన్నారు.